# ఆచార్యదేవోభవ



కథా నిలయం
శ్రీకాకుళం

రాత్రి పది గంటలు కావస్తోంది.

ఏలూరు రోడ్డు మీద
స్కూటర్ వేగంగా పోనిస్తూ
ఆ సినిమా హాలు జంక్షను దగ్గర ఏదో స్వల్పమైన అలజడిని గమనించి
వేగం తగ్గించాను.

"నమస్తె మాష్టారు." అన్నాడు స్కూటర్ ఆపమన్నట్టు సంజ్ఞచేస్తూ, ఓ అబ్బాయి.

తేరిచూస్తె–



నా స్టూడెంటు, మోహనకృష్ణ.

"ఏంటి, గొడవ!" అన్నాను.

"జగన్నాథం మేష్టారుసార్." అని పక్కకి చూపించాడు.

కొద్ది దూరంలో వున్నాడు నా సహాధ్యాయి జగన్నాథం.

కళ్ళు నావైపు తిప్పాడు కాని అంతలోనే పక్కనున్న రిక్షా కమ్మీ పట్టుకున్నాడు.

"ఏంటి, అసలింతకీ?" అని అడిగాను.

రిక్షా అబ్బితో తగువు. ఆ జంక్షన్ నుంచి మారుతీనగర్‌కి రూపాయి ఇస్తానంటాట్ట జగన్నాథం. రిక్షా అబ్బాయేమో రెండు రూపాయలిస్తేగాని రానంటున్నాడట.

"అయితే నన్నేం చెయ్యమంటావు?" అన్నాను; మళ్ళీస్కూటర్ స్టార్ట్ చేస్తూ

"అదికాదు మేష్టారు. వార్ని మీ స్కూటర్ మీద డ్రాప్ చేసేండి సార్; ఎట్లాగూ మాచవరం దాకా మీరెళ్ళాలిగా" అన్నాడు మోహనకృష్ణ.

మోహనకృష్ణ నాతో మాట్లాడుతున్నప్పుడల్లా నా వైపు సరాసరి చూడకుండా పక్కకి తిరిగి మాట్లాడ్డం గమనించాను. సన్నగా వాసన కూడా తగుల్తోంది.

నా సహోద్యోగి; బాటనీ లెక్చరర్ జగన్నాథంతన స్టూడెంటు మోహనకృష్ణ-బహుశా మరికొంత మంది కూడా కలిసి; ఆ జంక్షన్‌కి కొద్దిగా లోపలవున్న ఒక బార్‌లో ఇప్పటి వరకు గడిపి వుంటారని ఊహించాను.

తీసి కెళ్లానికైతేనాకేం అభ్యంతరం లేదు గానీ; అతడు పడిపోకుండా కూర్చోగలడా అని!" అన్నాను:

"ఎట్లాగో కూర్చుంటాడులే" అని సద్దుకు పోడానికి ధైర్యం చాలడం లేదు; జగన్నాథం వూగుతూవున్న పరిస్థితిని చూస్తే-

"మా మంచి మాట అడిగినావు బాబు; నీయమ్మకడుపుసల్లగ. మామూలు మడిసిని తీసికెల్లానికి తాగినోణ్ణి తీసి కెల్టానికీ తేడా లేదా? అందుకే రెండ్రూపాయలడిగినాం."

"మాటలు తిన్నగా రానీ. ఏంటదీ, తాగినోడు అడూ యీడూ అంటావ్?" అని మోహనకృష్ణ రిక్షా అబ్బి మీద

**భమిడిపాటి రామగోపాలం**

లేచాడు.

"షోన్లే బాబు, తాగినోడు గాకపోతే తాగినయ్య గోరు-" అని రిక్షా అబ్బి పక్కకి తిరిగి కన్ను గీటాడు.

"పైగానట రెండ్రూపాయలడిగినాం- అని నీకేమో రోయల్ పీ- అదేదో మహారాజు డైలాగు లాగా," అని మోహనకృష్ణ మరింత లేచాడు.

"సర్లే సర్లే. సరిగ్గా కూర్చోగలడేమో చూడు." అని మోహనకృష్ణని ఆ వాదన లోంచి తప్పించాను.

○ ○ ○

తలుపు తీస్తూనే గయ్యిమంది, జగన్నాథం యిల్లాలు నామీద! అసలు రోడ్డుమీద వాళ్ళింటికెదురుగా స్కూటర్ నిలబెట్టి ఇంజన్ ఆన్లోవుంచిద- "ఇల్లొచ్చింది దిగిలోపలికెళ్ళు బ్రదర్" అన వలసింది.

కాని అట్లా వదిలేస్తే, అతను ఇంట్లో పలివరకు వెళ్ళలేడనీ, సైడుకాలవలో పడిపోయి అక్కడే నిద్రలోకి జారి పోతాడనీ అనిపించింది. అందుచేత- జగన్నాథం అలా వెనక సీట్లో కూర్చుని వుండగానే స్కూటర్ ఆపి స్టాండు కూడా వేశాను.

చెయ్యి ఆసరా ఇచ్చి అతన్ని కిందికి దింపాను.

గేటు వరకు నడిపించాను.

అతని భుజంమీద ఓ చెయ్యి వుంచి రెండో చేత్తోగేటు తలుపు లోపలివైపున్న గడియను తప్పించాను.

అలాగే అతన్ని వీధి గది తలుపు వరకు నడిపించుకెళ్ళి కాలింగ్ బెల్ మ్రోగించాను.

"అడ్డమైన వెధవలూ సాయింకాలం అయ్యేసరికి వచ్చి తీసుకు పోవడం; పీకమొయ్యా తాగించేడమూనూ. ఏ అర్థ రాత్రప్పుడో ఈన్ని ఇంటికి తీసుకొచ్చి నా యెదాన్ని కొట్టకపోతే పొద్దుటే పంప రాదోయేమో? ఇప్పుడీయన్తో నేను బడే తిప్పలెవరిగ్గావాలి?- సర్లే. వొదిలి పెట్టం డామన్న. నే దీస్కెడతా లోనకి!"

అదీ, జగన్నాథం భార్య నాకు చేసిన సన్మానం

పాపం;- అనిపించింది.

తన మొగుడు సత్యహరిశ్చంద్రుడూ శ్రీరామ చంద్రుడూ వశిష్ఠుడూ అను కుంటూంది. ఎవరో ఇతరులు చెడగొట్టక పోతే అట్లాగే మిగిలేవాడని ఈ మహా పాపం అంతా మిగిలిన వాళ్ళదే అని నమ్ముతోంది యిల్లాలు-

○ ○ ○

మర్నాడు కాలేజీలో-


జగన్నాథానికి నాకూ కూడా ఖాళీగా వుండే సమయాన్ని వెతికి పట్టుకుని జగన్నాథాన్ని కలుసుకున్నాను.

"సారీ బ్రదర్. నీకు చాలా శ్రమ యిచ్చేను, రాత్రి." అన్నాడు జగన్నాథం; అదేదో గర్వం యిచ్చిన తృప్తిలో లాగా చిరునవ్వు విసురుతూ.

"దానికేంలే, మనం ఇద్దరం ఓ చోట పని చెయ్యడమే కాకుండా ఓ కాలేజీలో చదువుకున్నాం కూడా కదా. అంచేత ఇల్లాంటి చిన్న చిన్న శ్రమలు లెక్క లోకి రావులే." అన్నాను.

"థాంక్స్ ఇంటికి దిగ బెట్టేక మా ఆవిడ కూడా నీకు థాంక్స్ చెప్పడం పోయి నీమీద కోప్పడినట్టుంది. అందు కూడా నేను సారీ చెప్పాలి." అన్నాడు జగన్నాథం.






"ఆ చీవడ్లేవీ నాకు చెందవులే. అందుకని దానికి నేనేం బాధ పడలేదు." అని చెప్పాను.

"ఏదో, అలా అయిపోతూ వుంటుంది అప్పుడప్పుడు" జగన్నాథం.

"నాకు బాధ కలిగింది అందు క్కాదు. మనం చదువు కున్నప్పటికీ యిప్పటికీ ఎంత తేడా వచ్చిందనేది తల్చుకుంటే మాత్రం బాధ కలుగు తుంది. ఆరోజుల్ని నువ్వింత త్వరగా మర్చిపోయావని తెలిసినందుకూనూ!"

జగన్నాథం మాట్లాడలేదు.

"గాంధీ గారికి 1969తో నూరేళ్ళు నిండి పోవడం కాదుగానీ ఈ తాగుడొచ్చి మన మధ్య తరగతిని కూడా మధ్య తర గతిగా మార్చేసినందుక్కూడా నేను చాలా విచారిస్తున్నాను!.... అంతకు ముందంతా పుష్కలంగా డబ్బున్నవాళ్ళు పర్మిట్లు తెచ్చుకుని వైద్య సలహాలతో ఔషధాన్ని సేవించేవారు. పేదవాళ్ళేమో కల్లో, దొంగ సారాయో సంపాదించి తాగేవారు. ఈ ప్రొహిబిషన్ ఎత్తేడం వల్ల ఈ వ్యసనానికి మధ్య తరగతికూడా బానిసైపోవడం చాలా దుర్భరంగా వుంది బ్రదర్." అన్నాను.

"ఇంత తాగన్లేవయ్యా. మందు మీద బోలెడు టాక్స్‌లు వేసేసి ధర్లు పెంచే శారుగా." అని నవ్వాడు జగన్నాథం.

"తాగితే తాగు! ఎవడొద్దన్నాడు? ఇవాళంటే ప్రయివేట్లు నిషేధించి నీ ఆదాయం మీద ఆంక్షలు పెట్టేరుగాని నిన్నటి వరకూ రోజుకి పది గంటల పాటు ప్రయివేట్లు చెప్పి బాగానే సంపాదించే వుగా. అదంతా కరిగే వరకూ తాగు!

వద్దంటానికి నేనెవర్ని మధ్యన? ఐతే మనం చదువుకున్న నాటికీ యిప్పటికీ గురుశిష్య సంబంధాలు ఎంతగా దెబ్బ తిన్నాయో తల్చుకుంటూ వుంటే గుండె చెరువై పోతోంది!" అన్నాను.

బి. ఎస్సీలో జగన్నాథం బాటనీ మెయిన్ కెళ్ళాడు.

అయితే ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లీషులోనూ, తెనుగులోనూ కూడా ఫస్టుమార్కు లతనివే-ఎమ్మెస్సీ పాసై



**చుట్టాలొస్తున్నారు జాగ్రత్త**

ఇంటికొచ్చిన చుట్టం నెలరోజు లయినా వెళ్ళకపోయేసరికి భార్యాభర్తలు ఓ ప్లాన్ ఆలోచించారు.

"ఇవాళ రాత్రికి అతను భోజనానికొచ్చినప్పుడు మనిద్దగం ఏదొక విషయంలో పేచీ పెట్టుకుని పోట్లాడుకుందాం: అతను మనిద్దరిలో ఎవరొకరి వేపు మాట్లాడతాడు కదా: అప్పుడు రెండో వారు అతనిని "గెటౌట్" అని తరిమేయవచ్చు:" అన్నాడు భర్త.

రాత్రి భోజనం చేసే సమయంలో కూరలో ఉప్పు ఎక్కువయిందన్నాడు భర్త. "సరిపోయింది. ఎక్కువవలేదు" అంది భార్య. ఇద్దరూ మాటలు పెంచేసి పెద్ద ఎత్తున పోట్లాడుతూ ప్లాన్ ప్రకారం తలొంచుకుని భోజనం చేస్తున్న చుట్టంతో "మీరే చెప్పండి: ఉప్పు ఎక్కువయిందా, లేదా? అనడిగారు.

చుట్టం తలెత్తకుండా భోజనం చేస్తూనే "నాకేం తెలియదు: నేనింకో రెండువారాలు ఇక్కడే ఉండదల్చుకున్నాను." అన్నాడు నెమ్మదిగా.

లెక్చరర్ అయినాక శిష్యులకి ప్రయివేట్లు చెబుతున్నాడుగాని;

ఇంటర్మీడియట్‌లో ఉండగానే అతని సహాధ్యాయులమైన నాకూ రామయ్యకీ ఇంగ్లీషు ప్రయివేటు చెప్ప గలిగేటంతటి జ్ఞానం ఆతనిది!

ఆతను పేద విద్యార్థి కావడాన్ని నేనూ రామయ్యా అతనికి డబ్బు కూడా యిచ్చే వాళ్ళం, ప్రయివేట్ చెప్పినందుకు.

ఇంటర్మీడియట్ రెండో యేడాది హాఫ్‌ఇయర్లీ పరీక్షలై; సంక్రాంతి శలవుల తరవాత కాలేజీ తెరిచిన నాడు-

గొప్ప పండితుడూ అంతకన్నా గొప్ప అధ్యాపకుడూ అయిన మా తెలుగు మేష్టారు శివకామయ్య గారు క్లాసుకి వస్తూనే-

"నేనీ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నాను!" అని హాఫియర్లీ పరీక్షలఆన్సర్ పేపర్లు టేబిల్ కేసి కొట్టారు.

"ఆదేం?" అన్నట్టుగా మేమంతా హాహాకారాలు చేసేం.

"జగన్నాథానికి తెలుగులో తొమ్మిది మార్కు లొచ్చేయి. ఇంకా నేనెందుకు చెయ్యాలీవుద్యోగం?" అని గట్టిగా అరిచేరు శివకామయ్య మేష్టారు. ఆ మాటలంటూ ఆయన జగన్నాథం వేపుచూసిన చూపు నిప్పులు కురిసింది. అది శివకామయ్య గారి చూపు కాదు. శివుడు కామయ్య వైపు చూసిన తృతీయ నేత్ర దృష్టే.

హాఫియర్లీ పరీక్షల మధ్యలో పడింది; యూనివర్శిటీకి ఇంటర్మీడియట్ పరీక్షకి డబ్బు కట్టడానికి నిర్ణయించిన చివరి తేది.

జగన్నాథం ఆ పరీక్షకి చెల్లించవలసిన డబ్బు పోగుచేసుకునే పనిలో దేన్నీ లెక్క చేయడానికి వీల్లేకపోయింది.

సరిగ్గా తెలుగు పరీక్ష రోజునే: జగన్నాథాన్ని ఒక వ్యాపార వేత్త తనని కలవమన్నాడు; అదీ; ఉదయం పదకొండు గంటల లోపున; తనషాప్‌లో పరీక్ష ఫీజంతా తానే యిస్తానన్నాడు.

పదిగంటలకి తెలుగు పరీక్షఆరంభం. కనీసం అరగంట అయినా పేపరు వ్రాయకుండా పరీక్ష హాల్లోంచి బయటికి పంపరు; నాకేం రాయటానికి చాతాగాలేదన్నా సరే.

అట్లా పదిన్నరవరకు చేతికొచ్చిందేదో గొలికి బయట పడ్డాడు జగన్నాథం. చెప్పిన టైముకి చెప్పినచోట ఆ వ్యాపార వేత్తను కలుసుకొని డబ్బు తెచ్చుకుని పరీక్ష ఫీజు కట్టేశాడు.

జగన్నాథం ఇంచుమించు ఏడుస్తూ ఆ సమాచారం అంతా నిండు క్లాసులో నిలబడి తలవంచుకు చెప్పాడు.

అప్పటికీ శివకామయ్య మేష్టారు శాంతించలేదు. "నీకంత ఇబ్బందని నాకెందుకు చెప్పలేదు? ఆ డబ్బు నేనే యిచ్చే వాణ్ణి, అర్హతగల ఒక పేద విద్యార్థికి తోడ్పడ్డానని గర్వపడేవాణ్ణి." అనికూకలేశాం.

ఆ తరవాత జరిగిన రెండేళ్ళ బి.ఎస్సీ చదువులో; జగన్నాథానికి అనేకమంది ఆధ్యాపకులే ఆర్థికంగా తోడ్పడ్డారు.

"పద్ధతిలో మనం ఇప్పుడు ఏశిష్యుణ్ణయినా అభిమానించ గలుగుతున్నామా అనినాకుఆవేదన కలుగుతూ వుంటుంది. అప్పటి కన్నా యిప్పుడు కాలేజీలు సంఖ్యలో పెరిగాయి. బలంలో ఎదిగాయి సీట్లు మూడేసి రెట్లయ్యాయి. అయితే ఏ విద్యార్థి బ్యాక్‌గ్రౌండ్ మిటో మనకు తెలియదు కదా. అటంతా అలావుంచు. వాళ్ళను వ్యసనాలకు దూరంగా వుంచి వాళ్ళను సత్ప్రవర్తనలో ఉంచవలసిందిపోయి, వాళ్ళతో బాటు మనమూ వెళ్ళి తాగటమా?" అన్నాను.

జగన్నాథం వాచీచూసుకొని "సర్లే చెప్పావుగా. వస్తాను. క్లాసుంది." అని లేచాడు.

○ • ○

సరిగ్గా వారం గడిచింది.

ఈ సారీ రాత్రి పదిగంటలే-

ఈ మారూ నేను సినిమా నుంచే వస్తున్నాను.

ఇప్పుడూ ఆ జంక్షనే.

ఇవాళకూడా అక్కడ తూలుతూ రిక్షా బేరమాడుతున్నది జగన్నాథమే.

అయితే-

అతనికూడావున్నది మోహనకృష్ణ కాదు. గంగయ్యా చెంగయ్యా.

నాకూడా వెనకాల సీట్లో మా ఆవిడ-

ఒక మెరుపుచూపుతో జగన్నాథంనన్ను గమనించి స్కూటర్‌కి చెయ్యి అడ్డం పెట్టాడు.

"సారీబ్రదర్; మా ఆవిడుంది." అన్నాను స్కూటర్ స్లో చేసి.

"ఇట్సాల్‌రైట్. క్యారీ ఆన్." అన్నాడు జగన్నాథం.

నేను గేర్ మార్చి స్కూటర్ ముందుకి పోనిచ్చాను.

"ఎవరండి; అట్లా తూలుకుంటూ వొచ్చి స్కూటర్ ఆపాడు?" అంది మా ఆవిడ కొంచెం ముందుకి వంగి.

"గురు శిష్య న్యాయం అని-అదొక పదార్థం. ఇప్పుడు తూల్తోంది. కానీ పడ్తో సోల్తుంది గావును." అన్నాను అస్పష్టంగా.

కథా నిలయం
శ్రీకాకుళం
24.07.08